ఆంధ్రజ్యోతి

andhrajyothy.com సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.3, కనిష్ఠం 23.4



నిజామాబాద్
జిల్లా వార్తలు

5

మంగళవారం 12 ఆగస్టు 2025

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీనగర్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్ 2 ఏడీఈ చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 1నుంచి 8వరకు సిద్ధి వినాయక ఆలయం ప్రాంతంలో గాయత్రీ మాత ఆలయం ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు మార్చుటకు ఉదయం 11 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.



నులిపురుగుల నివారణే లక్ష్యం

8

- నివారణ మాత్రలు అందరికీ పంపిణీ చేయాలి
- బోర్గాం (పి) పాఠశాలలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



వరుణదేవా కరుణించు..

8

- సిరికొండలో గ్రామ దేవతలకు జలాలతో అభిషేకం
- శ్రీలొంకరామలింగేశ్వరస్వామి ఆలయంలో వరుణ యాగం



మూకుమ్మడి రాజీనామా

- కలెక్టర్‌కు అందజేసిన సంగం సొసైటీ సభ్యులు
- ఆర్థిక ఇబ్బందులే కారణం : సొసైటీ అధ్యక్షుడు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ఘనంగా జలాల్ బుకారి దర్గా
ఉర్సు ఉత్సవాలు
కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

బోధన్, ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): జలాల్ బుకారి దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ముగింపు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు కవాలి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీల నుంచి యువత బ్యాండ్ మేళాలతో, డప్పు చప్పుళ్లతో చాదర్‌ను తీసుకువచ్చి దర్గాపై కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జలాల్ బుకారి దర్గా ప్రాంగణంలో కవ్వాలి తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీ, ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు షర్ఫోద్దీన్, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి జిల్లా అధికారులు
హాజరుకావాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

8


ప్రభుత్వ కార్యాలయాల్లో
కలెక్టర్ తనిఖీలు

- సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కేంద్రాల్లో ఎరువుల స్టాక్‌ను ప్రదర్శించాలని సూచన



ఇది ఖర్చుల కాలం. ఒకవైపు వ్యవసాయ పనులు, మరోవైపు విద్యాసంవత్సరం ప్రారంభం కాగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న తరుణంలో సామాన్యుడు ఖర్చుల భారంతో కొట్టుమిట్టాడుతున్నాడు. తనకున్న వ్యవసాయ భూమిలో పంటలు వేసుకోవాలి, మరోవైపు తన పిల్లలకు మంచి విద్యను అందించాలి. అంతేకాకుండా వ్యాధుల బారిన పడితే ఆ ఖర్చు భరించాలి. ఇలా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ఇబ్బందులు పడుతున్న ఘటనలు నిత్యం మనజీవితంలో చూస్తున్నదే. రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు అదనపు భారంగా ఉంటుంది.





'వ్యయ'సాయం
పెట్టు'బడి'

వ్యవసాయం, విద్యపై పెరిగిన ఖర్చుల భారం

- ఒకవైపు బడి ఫీజులు, మరో వైపు సాగు ఖర్చులు
- ఒకేసారి రెండు రంగాలలో ఖర్చులతో సతమతం
- రెండు నెలల్లోనే సుమారు రూ.3వేలకోట్ల ఖర్చు
- పంటవేసేందుకు రూ.1.50 కోట్లు పైమాటే
- విద్యాసంవత్సరం ప్రారంభానికి రూ.1000 కోట్లు
- ఉమ్మడి జిల్లా రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులపై భారం
- అనారోగ్య సమస్యలు వస్తే ఆస్పత్రుల బిల్లుల మోత

నిజామాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రతీ విద్యాసంవత్సరం ప్రారంభంలో అటు పాఠశాలలు, ఇటు వ్యవసాయ పనులు కొనసాగుతాయి. ఒకవైపు తాను నమ్ముకున్న పంటభూమిని సాగు చేయడం, మరోవైపు పిల్లల చదువులు కొనసాగించేందుకు రైతన్న పడుతున్న కష్టాలు అంతా ఇంతా కావు. ప్రతీ యేడాది పిల్లల చదువు కోసం పెరుగుతున్న ఖర్చులు తల్లిదండ్రులపై తీవ్రప్రభావం చూపుతోంది. రైతన్నలపై మాత్రం ఇది డబుల్ ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలోనే రెండు నెలల వ్యవధిలో సుమారు రూ.3వేల కోట్లవరకు ఖర్చుచేయగా ఈ ఏడాది చివరి నాటికి ఆ ఖర్చు రెండింతలు కానుంది. ఇలా జూన్, జూలై ఆగస్టు నెలల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టిన ఖర్చుచూస్తే ఆశ్చర్యపోవాల్సిందే.

సాగు ఖర్చులు ..

విద్యాసంవత్సరంతో పాటు వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయాలి. వరిలో దుక్కి చేసేందుకు రూ.2వేల ఖర్చుకానుండగా నేరుగా దమ్ము చేయడానికి రూ.2 వేలు అవుతుంది. దాంతో పాటు విత్తనాల బస్తా రూ.850వరకు అవగా మందుల పిచికారీకి రూ.2500 వరకు ఖర్చు. ఇలా ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. మరో లక్ష ఎకరాల వరకు సాగయ్యే అవకాశం ఉంది.

విద్యారంగంలో ఖర్చులు ఇలా..

ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చదివించే తల్లిదండ్రులు అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు అధికంగా ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారు. అంతేకాకుండా ప్రతీ విద్యాసంవత్సరం ప్రారంభంలో పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, యూనిఫాంలు, స్కూల్ బ్యాగులు లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లు ఇతరత్రా సామగ్రి కొనుగోలు చేయాల్సిందే. వేలకువేలు ఖర్చుచేయాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం పిల్లలకు కావాల్సిన విద్యాసామగ్రిని అన్నింటిని సమకుర్చుకోవడానికి అయ్యేఖర్చు విద్యార్థుల తల్లిదండ్రులకు గుదిబండగా తయారవుతోంది. ఇదిలా ఉంటే స్కూల్ బస్సు రవాణా, కోచింగ్‌ల ఖర్చులు కూడా భారంగానే ఉంటుంది. అంచనా ప్రకారం ఒక మధ్యతరగతి కుటుంబంపై

మిగతా 8వ పేజీలో...

రెండు రంగాల ఖర్చులతో సతమతం..

ఒకవైపు బడిఫీజులు, మరోవైపు సాగు ఖర్చులు అన్నదాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రెండు రంగాల ఖర్చులను కలిపి చూసినట్లయితే ఒక రైతుకు, మధ్య తరగతి కుటుంబానికి మూడు నెలలు అత్యంత కష్టకాలం. సాధారణ కుటుంబంపై మూడు నెలల్లో రూ. 50వేల నుంచి 80 వేల వరకు, ఇదే రైతు కుటుంబంపై డబుల్ ప్రభావం చూపుతోంది. కేవలం మూడు నెలల్లోనే 60 నుంచి లక్ష వరకు ఖర్చు భారం పడుతోంది. వీటికి తోడు జబ్బు పడి ప్రైవేటు ఆసుపత్రికి వెళితే జేబుకు చిల్లు పడే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి జ్వరానికి రూ.2వేల నుంచి 4వేల వరకు ఖర్చు అవుతోంది.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజలకు సేవ చేసేవారిని
ప్రోత్సహిస్తాం

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రజలకు సేవ చేసేవాళ్లను అన్ని విధాలా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎడపల్లి శివారులోని అంబం గేటు వద్ద గల నిజాం షుగర్స్ భూమిలో ఇస్కాన్ మందిర నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వృద్ధాశ్రమం, తదితర వసతుల ఏర్పాటు కోసం భూమి కావాలని ఇస్కాన్ ప్రతినిధుల విన్నవించినందున రిజిస్ట్రేషన్ ధర ప్రకారం నాలుగు ఎకరాల భూమిని కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి దానిని ప్రతిపాదించగానే ప్రభుత్వ ధర ప్రకారం రిజిస్ట్రేషన్ చేయిస్తామన్నారు. అనంతరం ఇస్కాన్ ప్రతినిధి మాట్లాడుతూ.. బోధన్‌లో ఇస్కాన్ ప్రారంభించామని, నేటి వరకు అద్దె భవనంలో ఉంటూ కార్యకలాపాలు చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్, గంగా శంకర్, బిల్లా రాంమోహన్, పోల మల్కారెడ్డి, ఎల్లయ్య యాదవ్, ఇస్కాన్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

వంతెనపై జాలీలు
ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌యంచ గ్రామస్థుల వినతి

6

విద్యార్థులు కళా నైపుణ్యానికి
పదును పెట్టాలి

- బోధన్ కోర్టు న్యాయాధికారి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ దంపతులు

హరహర మహా దేవ..

- కాశీ విశ్వనాథునికి మహా రుద్రాభిషేకం
- పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఇందూర్ జిల్లా ప్రజల ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, అభివృద్ధి, లోక కళ్యాణం కోసం ఈ రుద్రాభిషేకాన్ని 50 ఏళ్లనుంచి నిర్వహిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్వాడిగల్లీలోని తన నివాసంలో శ్రావణ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని కాశీ విశ్వనాథునికి భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది వేద పండితులు పాల్గొని, శాస్త్రోక్తంగా మహాదేవునికి గంగాజలం, పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించడంతో పాటు మనశాంతి, దృఢ సంకలం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడితో చర్చిస్తున్న జిల్లా అధ్యక్షుడు దినేష్



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రతి బూత్‌ను బీజేపీ బూత్ చేయడమే లక్ష్యంగా పని చేస్తామని జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. జిల్లా కమిటీ బలోపేతం, బూత్ స్థాయి వరకు పార్టీ విస్తరణ, ప్రతి గ్రామంలో కార్యకర్తల నెట్‌వర్క్‌నిర్మాణం, యువతలో జాతీయవాద భావజాలాన్ని పెంపొందించడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చడం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ చర్యలు, స్థానిక సంస్థల నిర్మాణం వంటి అంశాలపై సమాలోచనలు జరిపినట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, పార్టీ జెండాను గ్రామం నుంచి పట్టణం, జిల్లా వరకు ఎగరేయాలని సూచించినట్లు దినేష్ పటేల్ కులాచారి తెలిపారు.



రైతు బీమాతో..
కొండంత ధీమా

- రేపటితో ముగియనున్న దరఖాస్తుల గడువు
- ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు
- జిల్లాలో అర్హులైన రైతులు 1,57, 502
- జూన్5 వరకు పట్టాలు పొందిన వారు 9,418

ఆర్మూర్ , ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకంతో బాధిత రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తోంది. గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో రైతు బీమా పథకాన్ని ప్రారంభించింది. బీమా కాలపరిమితి ప్రతీ యేడు ఆగస్టు 14 నుంచి ఆగస్టు 13వ తేదీ వరకు అమలులో ఉంటుంది. ఇందుకోసం నిర్దీత కాలంలో రైతులు రెన్యూవల్ చేసుకోవాలి. 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల లోపు రైతులు అర్హులు. పథకం కింద పేరు నమోదైన రైతు మృతి చెందితే బాధిత కుటుంబానికి పరిహారం కింద ప్రభుత్వం రూ.5 లక్షలను అందజేస్తుంది. బీమా నమోదు సమయంలో తమ వివరాలు పోర్టల్‌లో సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. తప్పులు ఉన్నాయని భావిస్తే వ్యవసాయ అధికారుల ద్వారా సరి చేయించుకోవాలి. ఈ పథకంలో ఒకరిని నామినిగా ఎంపిక చేసుకోవాలి. నామినిగా రైతు తమ కుటుంబ సభ్యులను మాత్రమే ఎంచుకోవాలి. ఇతరులను నామినిగా రాయిస్తే బంధుత్వాన్ని నిర్ధారించాల్సి ఉంటుంది. గతంలో పేరు రాసిన నామిని మరణిస్తే కొత్తవారిని నామినిగా చేసుకునే అవకాశం ఉంది.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి..

ముప్కాల్: ఈనెల 13వ తేదీ లోపు కొత్త పాస్ బుక్‌లు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ముప్కాల్ మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సంతకం చేసిన పట్టా పాస్‌బుక్ ఉన్న రైతులు రైతుబీమాకు అర్హులని సూచించారు.

నెల రోజుల్లో రైతు బీమా చెక్కు..

జిల్లాలో పథకానికి అర్హులైన రైతులు 1,57, 502 మంది ఉన్నారు. వారిలో జూన్5 వరకు పట్టాలు పొందిన వారు 9,418 ఉన్నారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతు మరణిస్తే ఏఈవోలు నామిని నుంచి రైతుబీమా డెత్ క్లైమ్ సర్టిఫికెట్లను స్వీకరిస్తారు. రైతులు మరణించిన వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం ఇస్తే ధ్రువ పత్రాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడమే కాకుండా నెల రోజుల్లోపే బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చూస్తారు.

దరఖాస్తుకు ఆగస్టు 13 చివరి తేదీ

పథకం పునరుద్ధరణకు గడువు ఈ నెల 13వ తేదీన ముగియనుంది.

మిగతా 8వ పేజీలో...

వంతెనపై ఇనుప జాలీలు ఏర్పాటు చేయాలి

● అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్



అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యంచ గ్రామస్థులు

నవీపేట,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ గోదావరి బ్రిడ్జి పై ఇరువైపులా రక్షణ కోసం ఇనుప జాలిలను ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్థులు సోమవారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రజావాణిలో భాగంగా పలువురు గ్రామస్థులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. గత కొన్ని సంవత్సరాలుగా యంచ గోదావరి బ్రిడ్జి నుండి నదిలో దూకి పలువురు ఆత్మహత్యకు పాల్పడ్డారని వారు పేర్కొన్నారు. నదిలో వేర్వేరు సార్లు దూకిన పలువురిని గ్రామానికి చెందిన పలువురు యువకులు కాపాడడం జరిగిందని వారు వివరించారు. ఈ విషయంపై ఇటీవల హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందజేయగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులతో పాటు తమకు సమాచారం అందిందని వారు వివరించారు.

● యంచలో పుష్కర ఘాట్‌ను నిర్మించాలి

మండలంలోని యంచ గోదావరి వద్ద పుష్కర ఘాట్‌ను నిర్మించాలని పలువురు గ్రామస్థులు సోమవారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిప్రతం అందజేశారు. ప్రధాన రహదారి పక్కనే యంచ గ్రామం ఉన్నందున గోదావరి వద్ద పుష్కర ఘాట్ నిర్మిస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● సాలూర ఎంపీడీవో శ్రీనివాస్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

సాలూర,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన కావాల్సిన మందులు సరిపడ ఉన్నాయా అని మెడికల్ ఆఫీసర్‌రాజ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల అప్రమత్తతపై అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలన్నారు.ప్రజలు సైతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఆర్మూర్‌టౌన్:ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్త వహించాలని మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమైళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో మహిళలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోవార్డు ఆఫీసర్‌నితిన్, నర్సయ్య, ఆర్పీసమత, తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

చెట్టు కూలి ధ్వంసమైన ఇల్లు



మెంగారంలో ఇంటిపై కూలిన మర్రి వృక్షం

లింగంపేట,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి):మండలంలోని మెంగారంలో సోమవారం ఎల్లారెడ్డి-కామారెడ్డి రహదారికి ఇరువైపులా ఉన్న భారీ మర్రివృక్షం కూలి గ్రామానికి చెందిన ఎంకొళ్ల ఎంకవ్వకు చెందిన పెంకు టిల్లు కూలిపోయింది. ఎల్లారెడ్డి-కామారెడ్డి రహదారికి పక్కనే ఉన్న ఇంటి ముందు ఉన్న మర్రి వృక్షం ఒక్కసారిగా కూలి ఇంటిపై పడడంతో ఇల్లు సగభాగం కూలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదని వారు తెలిపారు. ఎల్లారెడ్డి-కామారెడ్డి రహదారికి ఇరువైపుల ఉన్న మర్రి వృక్షాలు ప్రమాదక రంగా మారాయని గాలివానకు రోడ్డుపై కూలిపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నాయని అంతేకాకుండా కొంత కాలం క్రితంలింగంపేట మండల కేంద్రంలో బైక్‌పై వెళ్తుతున్న సురాయిపల్లికి చెందిన ఒక వ్యక్తిపై పడడంతో అతడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఆర్అండ్‌బీ అధికా రులు స్పందించి రోడ్డుపై భారిగా పెరిగిన మర్రి వృక్షల శాఖలను తొలగించి వాటి బరువును తగ్గిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని వృక్షలు సైతం మరికొంత కాలం నీడను ఇస్తాయని మండల ప్రజలు అంటున్నారు.

మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

మాక్లూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాం(కే)గ్రామానికి చెందిన సంగెవార్ ప్రకాష్(44) అనేవ్యక్తి మురికి కాలువలో పడి మృతిచెందినట్లు ఎస్సైరాజశేఖర్ తెలిపారు.మృతుడు ప్రకాష్ ఆదివారం రాత్రి 11గంటల ప్రాంతంలో మూత్ర విసర్జనకై తనఇంట్లో నుంచి బయటకు వెళ్లి మూత్ర విసర్జన చేసి తిరిగి ఇంటిలోపలికి వస్తుండగా ప్రమాదవశాత్తు తన ఇంటి ముందట ఉన్న మురికి కాలువలో కాలు జారి పడిపోయారు. దీన్ని గమనించిన మృతుని భార్య లక్ష్మీ కాలువలో నుంచి లేపి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో రెండు రోజుల జైలు

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి):పట్టణంలోనిడ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో పటుబడ్డ పలువురికి సెకండ్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ రెండు రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఇటీవల ఆర్మూర్ శివారులో డ్రంకెన్‌డ్రైవ్‌లో నలుగురు వ్యక్తులు పట్టుబడగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులోహాజరు పర్చగా సెకండ్ క్లాస్ న్యాయాధికారి గట్టుగంగాధర్ రెండురోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి మృతి

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారులో మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామానికి చెందిన కైరి నరేష్ (39) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గత కొన్ని నెలలుగా భార్యతో గొడవపడి ఫత్తెపూర్ గ్రామంలో కూలీ పని చేసుకుంటూ.. జీవనం గడుపుతున్న నరేష్ మద్యానికి బానిసై పురుగుల మందు తాగి మృతిచెందినట్లు తల్లి కైరి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఉర్దూఘర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి):ఉర్దూఘర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్‌తో పాటు ఉర్దూఘర్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఉర్దూఘర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. కొంతమంది పాత ఉర్దూహాల్‌ను కూలగొట్టి ఉర్దూఘర్‌ను అభివృద్ధి కోరగా ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఉర్దూఘర్ పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూఘర్‌ను పది సంవత్సరాలుగా ఎలాంటి శుభకార్యాలు జరగలేదని, ఈ ఏడాది ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా ఉర్దూఘర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రాకాసిపేటలోని మైనారిటీ సోదరులకు శ్మశాన వాటిక కోసం మూడెకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షుడు పాషా మొయినోద్దీన్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, ఉర్దూఘర్ చైర్మన్ బ్యాటరీ బాబా, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉర్దూఘర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

కేజీబీవీలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



కేజీబీవీలో విద్యార్థులకు మాత్రలను అందజేస్తున్న తహసీల్దార్



జక్రాన్‌పల్లిలో..



పోతంగల్‌లో..

నవీపేట/కోటగిరి/సాలూర/జక్రాన్‌పల్లి/ఆర్మూర్/కమ్మర్‌పల్లి/ముప్కాల్/భీమ్‌గల్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న బాలికలకు తహసీల్దార్ వెంకట రమణ ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ప్రతీ సంవత్సరం ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పోతంగల్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నులి పురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రలను తహసీల్దార్ గంగాధర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.నులి పురుగుల మాత్రలు వేయడం వల్ల పిల్లలకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజూష, సాలూర సొసైటీ చైర్మన్‌అల్లెజనార్దన్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఖాజాపూర్ అనిల్, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.మండల గ్రామ పాఠశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని నిర్వ హించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను తహసీ ల్దార్ కిరణ్మయి, ఎంఈవో శ్రీని వాస్ వేశారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీవో సతీష్‌కు మార్, ప్రధానోపా ధ్యాయుడు లింగన్న, వైద్యాధికారులు,ఏఎన్‌ఎంలు,టీచర్లుపాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల దినో త్సవంలో భాగంగా విద్యార్థులకు వైద్య సిబ్బంది నులి పు రుగుల నివారణ మాత్రలను వేశారు.సోమవారం జాతీ య నులి పురుగులనిర్మూలదినోత్సవాన్ని పురస్కరించుకుని చౌట్‌పల్లి ప్రభుత్వఆస్పత్రి పరిధి గ్రామాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలో సోమవారం మండల వైద్యా ధికారి డాక్టర్ సుప్రియాతో కలిసి నులిపురుగుల నివారణ మా త్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్స వం పురస్కరించుకొని సోమవారం ముప్కాల్, బాల్కొండ మండలాలోని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలో ఆల్బెండ జోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో వేల్పూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జైడి చంద రవి ఏఎన్ఎం సుకన్యతో కలిసి పంపిణీ చేశా రు. బాల్కొండ ప్రభుత్వ పాఠశాలలో తహసీల్దార్ శ్రీధర్ ఎంఈవో బట్టు రాజేశ్వర్‌తో కలిసి మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ఆరోగ్య విస్తరణ అధికారి వేణు, శంకర్, ప్రశాంత్, సుజాత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.పట్టణ కేంద్రంలోని బోయిగల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ అజయ్ పవర్ ఆధ్వర్యంలో నులి పురుగు నివారణ మాత్రలను వేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి, ప్రధానోపాధ్యా యుడు సత్యరమేష్, ఉపాధ్యాయులు రఘువాస్, అశోక్, రవీందర్, జాన్, విల్సన్, మహేందర్, మురళి, రాములు పాల్గొన్నారు.

ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలి : సబ్‌కలెక్టర్

బోధన్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ప్రధాన సంపాదకుడు మరణించిన కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ లైఫ్ అండ్ బెనిఫిట్స్ స్కీమ్ ఈ పథకం వర్తిస్తుందన్నారు. అణగారిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వెంటనే 20వేల రూపాయలు అందజేయబడతాయన్నారు. కావున ప్రతీ ఒక్కరు ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకంపై అవగాహన కలిగిఉండాలన్నారు. మరణించిన వ్యక్తి 18సంవత్సరాల నుంచి 60సంవత్సరాల లోపు మధ్య వయసు కలిగి ఉండాలి. మరణించిన వ్యక్తి యొక్క నామిని ఈ అవసరమైన పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. మరణించిన వ్యక్తి యొక్క నామిని దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరణించిన వ్యక్తి యొక్క డెత్ సర్టిఫికేట్, మరణించిన వ్యక్తి యొక్క ఆధార్ కార్డు, లబ్ధిదారుడి ఆధార్ కార్డులు, లబ్ధిదారుడు, మరణించి వారి యొక్క పాస్‌పోర్టు ఫొటోలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, లబ్ధిదారుడి బ్యాంకు ఖాతా జిరాక్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే బోధన్ డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, తహసీల్దార్‌లను సంప్రదించాలన్నారు. బోధన్ డివిజన్‌లోని ప్రజలందరు దీనిపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ కోరారు.

అభివృద్ధికి నిధుల మంజూరు

భీమ్‌గల్,ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెం ట్‌లోని అభివృద్ధి పనులకు ఎంపీ ధర్మపురి అర్వింద్ మూండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఆరే రవీందర్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ దేశంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందని ఇందులో భాగంగానే పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ లార్ప్ ద్వారా రూ.మూడు కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులలో ముచ్కూర్ గ్రామంలో రామాల యం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.4 లక్షలు, రహత్ నగర్ గ్రామంలో బస్సు షెల్టర్ హాల్ నిర్మాణం కొరకు రూ.4 లక్షలు మంజూరు చేశారని ఇట్టి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఇవేకాక ఎంపీ అరవింద్ పార్లమెంట్ పరిధిలో గతంలో ఎంపీ చేయని రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, జాతీయ పసుపు బోర్డు ఈసుకొచ్చి బోర్డు కార్యాలయం నిజామాబాద్ గడ్డపైన ఏర్పాటు చేయించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరేరవీందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తోటగంగా రాం, ఓబీసీ జిల్లాఉపాధ్యక్షుడు బండారి లక్ష్మణ్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు భూక్య మోహన్, ఎస్టీసెల్ మండల ఉపాధ్యక్షుడు రమావంత్ వెంకటేష్, బీజేవైఎం నాయకులు ఉన్నారు.

విద్యార్థులు కళా నైపుణ్యానికి పదును పెట్టాలి

● బోధన్ కోర్టు న్యాయాధికారి శేషతల్ప సాయి



విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేస్తున్న న్యాయాధికారి

బోధన్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమలో ఉన్న కళ నైపుణ్యానికి పదును పెట్టాలని బోధన్‌కోర్టు న్యాయాధికారి శేషతల్పసాయి అన్నారు.సోమవారం బోధన్‌లోని ప్రభుత్వడిగ్రీ కళాశాలలో భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో సప్తస్వర మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో సాహితి సౌరభ్యం, కథారచన, గేయ రచన కార్యశాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు న్యాయమూర్తి శేషతల్ప సాయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళ నైపుణ్యాలను వెలికి తీసేందుకు కార్యశాల నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమలో ఉన్న కళ నైపుణ్యానికి పదును చేపట్టాలని ప ఏర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, సినీ టీవీ రచయిత మౌనశ్రీ మల్లిక్ గేయ రచన మెలకువలు అనే అంశంమీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాట్రగడ్డ భారతి, సప్తాస్వర మ్యూజిక్ అకాడమీ ఫౌండర్ విరించి కుట్లలతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీవీ వరప్రసాద్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

బీర్కూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపం లోని గుట్ట ప్రాంతంలో పేకాట ఆడుతున్నరన్న సమాచారం మేరకు ఆదివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు రూ. 1400 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

రామారెడ్డి: రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోసానిపేట్ గ్రామ శివారులో ముగ్గురు పేకాట రాయలను అరెస్టు చేసి రూ. 19,920స్వాధీనం చేసుకున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సాయంత్రం పోసానిపేట్ గ్రామం శివారులో వ్యవసాయ భూమి వద్ద రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన యువకులు గోవింద్ స్వామి, కట్లకుంట సుధాకర్, పోసానిపేట్ గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డి లను అరెస్టు చేసి డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు. పేకాట దాడిలో ఎఎస్ఐ సంపత్ కుమార్, ముగ్గులు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

భాజన్ చెరువులో గుర్తు తెలియని మృత దేహం

బీర్కూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ గ్రామశివారులోని భాజన్ చెరువులో సోమవారం ఒక గుర్తు తెలియని మృత దేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భాజన్ చెరువు వైపుకు వెళ్లిన స్థానికులు చెరువులో తేలి ఆడుతున్న మృత దేహాన్ని గమనించారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని బయటకు తీయించారు. మృతుడి వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృత దేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దాబాలపై పోలీసుల దాడి.. యాజమాన్యాలపై కేసు

నిజాంసాగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దాబాలలో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అనుమతించడంతో ఆదివారం రాత్రి దాబాలపై పోలీసులు దాడి చేశారు. దాబా యజమానులపై కేసు నమోదు చేశారు. నిజాంసాగర్ మండలం మాగీ గ్రామ శివారులో ఎల్లారెడ్డి నాందేడ్ రహదారిపై ఇరుపక్కల ఉన్న మాగీ గ్రిల్స్ బీడీల మైసమ్మ దాబా భవాని ధాబా యాజమాన్యాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

కిష్టాపూర్ 30 పందుల అపహరణ

బీర్కూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి 30 పందులను దొంగలు అహరించుకునిపోయినట్లు బాధితుడు తెలిపారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన సాయిలు తన కొట్టంలో 30 పందులను తాళం వేసి ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం సాయిలు కొట్టం వద్దకు వచ్చి చూడగా కొట్టం తాళం పగులగొట్టి ఉంది. 30 పందులు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు తెలిపాడు. ఈ మేరకు సాయిలు బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. లక్ష రూపాయల విలువైన పందులను ఎత్తుకెళ్లాడని బాధితుడు తెలిపాడు.

హనుమాన్ మందిర నిర్మాణానికి భూమిపూజ

సాలూర,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): సాలూర మండలం మందర్నా గ్రామంలో హనుమాన్ మందిరం నిర్మాణం సందర్భంగా సోమవారం గ్రామ పెద్దలు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు సుంకిని మహరాజ్‌చే ప్రత్యేక పూజలు నిర్వహించి మందిర నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్, సాలూర మండల అధ్యక్షులు రావుబా గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మందర్నారవి రాజేందర్, మాలిపటేల్, మందిర కమిటీ ప్రతినిధులు రావుబా మాధవరావు పాల్గొన్నారు.

అంక్సాపూర్ పాఠశాలకు సామగ్రి వితరణ

వేల్పూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అంక్సా పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చిట్టాపూర్ గ్రామ వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి పాఠశాలలో విద్యబోధనకు సంబందించిన వివిద రకాల సామ గ్రిని వితరణ చేశారని హెచ్‌ఎం మల్లేశ్వరి తెలిపారు.

రెంజల్: మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలకు 25బెంచీలను అందజేసినట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన ఏనుగు దయానంద్ రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలకు 25బెంచీలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, అనిల్, అపర్ణ, లావణ్య, లక్ష్మి, సుధారాణి, ప్రతాప్, ఉమేష్, సిరాజుద్దీన్, ఖాజా, మంజుల, పీడీ సాయి బాబా, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

రాజరాజేశ్వర మందిరం వద్ద అన్నదానం

రుద్రూరు,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసాన్ని పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు. మంగళ హారతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, యువరాజ్ అప్ప, ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీధర్ గౌడ్, రీతు గౌడ్, కటికే రామ్‌రాజ్, పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

కమ్మర్‌పల్లి, ఆగస్టు 11: (ఆంధ్రజ్యోతి)మండలంల లోని హసాకొత్తూర్ మారుతినగర్ వడ్డకాలనిలో వడ్డర సంఘ భవన ప్రహరిగోడ నిర్మాణానికి సోమవారం కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్, గ్రామశాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్, నాయకులు బుచ్చిపాపల్లయ్య, ఏనుగు మనోహర్, ఎడ్ల శ్రీకాంత్, సృజన్, మహేందర్, మేడం రమేష్, పురుశోత్తం, శ్రీధర్, రాజేందర్, రాజేశ్వర్, వడ్డర సంఘం సభ్యులు పాలొన్నారు.

మాల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ఆలూర్,ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో మాల మహానాడు ఆలూర్ మండల అధ్యక్షుడు అగ్గు క్రాంతి ఆధ్వర్యంలో మాల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాల మహానాడు నిజామాబాద్‌జిల్లా జాయింట్ సెక్రటరీ, ఆలూర్ మండల ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు, కోశాధికారి పిట్ల శోభన్, బంజ వికాస్, పెండబాస్కర్, హరీష్, శేఖర్, మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి భారీన పడకుండా చూడాలి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర నాయకుడు బట్టు రవి మాట్లాడు తూ యువత డ్రగ్స్ గంజాయి భారీన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపి మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్య లు తీసుకోవాలని యువత డ్రగ్స్ సేవిస్తు జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారు, ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు నరేష్, రవి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యల గుట్ట రాజరాజేశ్వరి స్వామికి ప్రత్యేక పూజలు



రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వేల్పూర్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అయ్యల గుట్ట రాజరాజేశ్వరి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రసాదాల స్వీకరించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈవ్‌టీజింగ్‌చేస్తే షీ టీంకి సమాచారం ఇవ్వాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ముప్కాల్,ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని సబ్‌డివిజనల్ షీటీం కానిస్టేబుల్స్ విగ్నేష్, సుమతి, బాల్కొండ ఎస్సై శైలేందర్ విద్యార్థులకు సూచించారు.సోమవారం బాల్కొండ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు షీటీం అవగాహన కల్పించారు. షీటీంకు సమాచారం ఇచ్చిన మహిళల పేర్లు గోప్యంగా ఉంచుతామని ఈవ్ టీజింగ్‌కు గురైన వారు భయపడకుండా తమకు సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షీటీంనంబర్ 8712659795, 100 డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయ బృందం, పోలీస్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏవో

నవీపేట/ముప్కాల్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): అర్హులైన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏవోనవీన్ కుమార్,ముప్కాల్ ఏవో సాయిక్రిష్ణ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులను స్వీకరించారు. 18సంవత్సరాల నుంచి 59సంవత్సరాల లోపు గల రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని ఏఈవోలకు అందజేయాలని ఆయన కోరారు. ఈ నెల 13లోగా సంబంధిత రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.


13న ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట

బోధన్,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): ఈ నెల 13న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ భాస్కర్ రావు తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాకాసిపేటలోని ఎక్సైజ్ కార్యాలయంలో 13న ఉదయం 10గంటలకు వేలం ప్రారంభమవుతుందని, ఆసక్తిగల వారు పాల్గొనాలని సీఐ పేర్కొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, పలకల పంపిణీ

కోటగిరి,ఆగస్టు11(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని వల్లభాపూర్, యాద్గార్‌పూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు, విద్యార్థులకు పలకలు, స్కూల్ బ్యాగులను కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో సుమారు 50మందికి పైగా చిన్నారులు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్, విలాస్, గంగాధర్, అశోక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

ముప్కాల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ ఆదర్శ జూనియర్ కళాశాలలో సైబర్ మోసాలపై, మాదక ద్రవ్యాల పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని బాల్కొండ ఎస్సై శైలేందర్ నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ క్రైం,మైనర్‌చే డ్రైవింగ్, ఇవ్ టీజింగ్, విద్యార్థులు మాదక ద్రవ్యాల భారీన నడకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం గణేస్, సుకుమార్, విజయలక్ష్మీ, శ్రీనివాస్, రాజ్, శ్రావణి పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపాల్ నళిని

జిల్లాస్థాయి బేస్‌బాల్ మహిళల సెలక్షన్ ప్రాబబుల్స్ ఎంపికలు

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుద్దపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడామైదానంలో జిల్లాస్థాయి బేస్‌బాల్ మహిళల సెలక్షన్ ప్రాబబుల్స్ ఎంపిక సోమవారం జరిగింది. క్రీడాకారిణిలకు మూడు రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నళిని మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 18 వరకు ఆదిలాబాద్ జిల్లా ఐపీ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చాలని జిల్లాకు, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, సునీత, సాఫ్ట్‌బాల్ కోచ్ మౌనిక, పీఈటీలు జ్యోత్స్న, నర్మద, క్రీడాకారిణిలు తదితరులు పాల్గొన్నారు.

మూలన పడ్డ చెత్త సేకరణ సైకిళ్లు

▸▸ పేరుకుపోతున్న చెత్త

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ అయిన నడిపల్లి సచివాలయంలో మూడు నెలలుగా రెండు చెత్త సేకరణ సైకిళ్లు మూలన పడ్డాయి. దీంతో చెత్త సేకరణ సక్రమంగా జరుగకా రోడ్లపై చెత్త దర్శనమిస్తుంది. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది చెత్త సేకరణ సైకిళ్లను బాగుచేయించి పేరుకుపోతున్న చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

16న మురళికృష్ణ మందిరంలో గోకులాష్టమి వేడుకలు

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండల కంద్రంలోని మిట్టపల్లి గ్రామంలోగల మురళీకృష్ణ మందిరంలో గోకులాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు మిట్టపల్లి గ్రామ కమిటీ ఆలయ పూజారి సంజీవ్‌శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న ఉదయం అర్చన, అభిషేకం, మధ్యాహ్నం డోలారోహనం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకిసేవా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.



పెద్దమ్మతల్లి హోమ్‌ఫుడ్స్ పేర తయారు చేసిన పిండి వంటలు



బూందీ లడ్డూలు, రవ్వ లడ్డూలు, సకినాలు అరిసెలు



చవుటి వనజ తయారు చేసి జిల్లా కేంద్రంలోని స్టాళ్లలో ప్రదర్శించిన పిండి వంటలను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

పిండి వంట

లాభాల ఘుమ ఘుమ

▸▸ రుచికరం.. చవుటివారి పిండి వంటలు
▸▸ పెద్దమ్మతల్లి హోమ్ ఫుడ్స్ పేర తెలంగాణ సంప్రదాయ పిండి వంటల విక్రయాలు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఆహా ఏమి రుచి తినరా మైమరిచి అన్నట్టున్నాయి పెద్దమ్మతల్లి హోమ్ ఫుడ్స్ తెలంగాణ సంప్రదాయ పిండివంటలు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఇందిరా క్రాంతి పథం మహిళా సమాఖ్యల ద్వారా సూక్ష్మ అహార శుద్ధి కార్యక్రమం కింద రుణ సదుపాయం పొందిన గ్రామానికి చెందిన చవుటి వనజ తయారు చేస్తున్న వివిధ రకాల పిండివంటలు భోజన ప్రియుల నోరూరిస్తున్నాయి. వనజ తయారుచేసిన పిండి వంటలకు స్థానికంగా మంచి క్రేజీ ఉండడంతో పాటు ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో రాష్ట్రరాజధానిలోను ప్రముఖుల గుర్తింపును పొందుతున్నాయి. ఇందిరాక్రాంతి పథం ద్వారా 5లక్షల రుణం పొందిన చవుటి వనజ ఆదాయ వృద్ధి కార్యక్రమంలో భాగంగా తన ఇంట్లోనే పెద్దమ్మతల్లి హోమ్ ఫుడ్స్ పేర తెలంగాణ సంప్రదాయ పిండి వంటలైన అరిసెలు, గారెలు, బూరెలు, గర్జెలు, సకినాలు, అప్పాలు, మురుకులు, రవ్వలడ్డూలు, కార, బూంది లడ్డూలాంటి పిండి పదార్థాలను భర్త చవుటి నర్సయ్య సహకారంతో తయారు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో భార్యాభర్తలిరువురు సంపాదన వైపు పరుగులు తీస్తున్న ఈ రోజుల్లో పండుగలు పబ్బాలకు ఇంట్లో సమయాన్ని కేటాయించి పిండి వంటలు తయారు చేసుకునే పరిస్థితులు కనిపించకుండా పోయాయి. ఈ తరుణంలో నా ణ్యతతో కూడిన తెలంగాణ సాంప్రదాయ పిండి వంటలను తయారు చేసి సరసమైన ధరలకు సానికంగా అందిస్తున్నామంటే కాదనే వారేవరుంటారు?. ప్రస్తుత తరుణంలో పిల్లలు, పెద్దలు సైతం ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లకు అలవాటుపడి తెలంగాణ పిండివంటల రుచి తెలియకుండపోతున్న తరణంలో ఈ వంటలపై అవగాహ కల్పించడంతో పాటు మహిళ సంఘాల ద్వారా పిండి వంటలు చేంంచి విక్రయింపజేసి మరుగున పడన తెలంగాణ పిండి వంటల రుచులను తిరిగితె ప్పించడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి అందిచాలన్న అధికారుల అవగాహన, ఆలోచన, విస్తృతస్థాయి చర్చలు ఫలించాయి. ఇందుకు కమ్మర్‌పల్లి మండలకేంద్రానికి చెందిన చవుటి వనజ ముందుకు వచ్చి తల్లి అత్తమ్మల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించే తెలంగాణ సాంప్రదాయ పిండివంటలపై అవగాహన కలిగిఉండి ముందుకువచ్చింది. తొలిదశలో లక్ష రూపాయల రుణసదుపాయంలో పిండి వంటల త యారి ప్రారంభించింది. మొదట వ్యాపారం మందకొడిగా సాగింది. దీంతో పెద్దమ్మతల్లి హోమ్‌ఫుడ్స్ పేరుతో తమ సంఘ సభ్యురాలు వనజ పిండివంటల తయారీపై ఐకేపి మహిళా సంఘాల సభ్యులు విస్తృత ప్రచారం చేశారు. ప్రస్తుతం వనజ చేపట్టిన ఈ వ్యాపారం పరుగులు పెట్టింది.

రూ. లక్షతో వ్యాపారం ప్రారంభించాం..
- నిర్వాహకురాలు చవుటి వనజ

మొదట లక్ష రూపాయల రుణంతో ప్రారంభించిన వ్యాపారం పెట్టుబడి (రుణం) ఐదు లక్షలకు చేరుకుందని 21 వేల రుణ వాయిదా చెల్లిస్తు అదనంగా మరో 15 నుంచి 20 వే లు సంపాదిస్తున్నట్లు చవుటి వనజ తెలిపారు.

జిల్లాస్థాయిలో పిండి వంటల ప్రదర్శన

జిల్లా కేంద్రంలో నిర్వహింపబడే స్వాతంత్రదినోత్సవం, గణతంత్ర దినోత్సవాల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లలో ఐకేపీ అధికారులు చవిటి వనజకు తనహోఫుడ్స్ ద్వారా తయారు చేసిన పిండి వంటలను ప్రదర్శించి విక్రయాలు జరుపుకునే అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా రుచి సుచితయారైన పిండివంటలు సందర్శకులను ఆకర్షించాయి. తాను తయారుచేసిన పిండి వటంలకు ముంబయి, హైదరాబాద్ లాంటి మహానగరాలు కాకుండా గల్ఫ్ లాంటి విదేశాల నుంచి ఆర్డర్‌లు వస్తున్నాయని వనజ గర్వంగా చెప్పుకుంటుంది.

రుచి చూసిన ఐఏఎస్ అధికారులు

తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఐకేపి ఉద్యోగుల బదిలా ప్రక్రియచేపట్టిన సందర్భంగా తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)రాష్ట్ర ముఖ్యకార్యనిర్వాహన అధికారి(సీఈవో) దావ్యాదేవరాజన్ ఐఏఎస్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్గట్ల మండల సెర్ప్ ఏపీఎం కుంట గంగారెడ్డి సెర్ప్ ఉత్యోగుల సంఘం జేఏసినాయకులు ఏపురి నరసయ్య, బానాల రాజరెడ్డి, మ హేష్, జానయ్య, రాజరెడ్డి, యాదగిరి రాజప్ప సమా ఖ్య సభ్యురాలు చవుటి వనజ తయారుచేసిన పిండివంటలను అందజేయగా పిండివంటలను రుచిచూసిన సంతృప్తి వ్యక్తం చేస్తు వనజను అభినందిస్తు మహిళ సంఘాలు తయారుచేసే వస్తువులకు విస్తృత ప్రచారం లభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- జాతీయ పండుగలకు అథితులకు పిండి వంటల రుచి చూపిస్తున్న ఐకేపీ అధికారులు

జాతీయ పండగలైన స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఐకేపీ కార్యాలయానికి వచ్చే ముఖ్యఅతిథులకు మిఠాయిలకు బదులు పెద్దమ్మతల్లి హోమ్ ఫుడ్స్ పేర తెలంగాణ సంప్రదాయ పిండివంటలైన అరిసెలు, గారెలు, బూరెలు, గర్జెలు, సకినాలు, అప్పాలు, మురుకులు, రవ్వలడ్డూలు, కార, బూంది లడ్డులాంటి పిండివంటలు కొనుగోలు చేసి అతిదులకు అందజేయడం ఆనవాయితీగా మారింది. ఈ కారణంగాకూడ ఈ పిండివంటల రుచులప్రచారం ముమ్మారంగా జరిగి పెత్త ఎత్తున ఆర్డర్‌లు వస్తున్నాయని ఆమె తెలిపింది.



పిండి వంటల బాక్స్‌ను సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగాధర్‌కు అందజేస్తున్న వనజ నర్సయ్య దంపతులు

సిద్ధరామేశ్వర ఆలయంలో కిక్కిరిసిన భక్తులు

▸▸ స్వామివారికి ప్రత్యేక పూజలు, అన్నదానం

భిక్కనూరు, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయం శ్రావణమాస సోమవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. తెల్లవారుజామున నుంచే ఆలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు చేరుకుని మూలబావి వద్ద స్నానమాచరించి క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి, మాతా భువనేశ్వరీ అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు వేదమంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కొడెలు కట్టి, గండదీపాలు తీసి, పుట్టువెంట్రుకలు, సత్యనారాయణ పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున దుకాణాలు వెలియగా, ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం నుంచి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నప్రసాదశాలలో క్యూలైన్ రెయిలింగ్ ఏర్పాటు..

ఆలయ ప్రాంగణంలోని అన్నప్రసాదాశాలలో మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పుండరీకం-సుశీల దంపతులు క్యూలైన్ రెయిలింగ్‌ను ఏర్పాటు చేయించినట్లు ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు దాత కుటుంబసభ్యులను సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని, లడ్డూప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, ఆలయ సిబ్బంది, అర్యకులు, భక్తులు పాల్గొన్నారు

సిద్ధరామేశ్వర స్వామికి ముస్లిం వ్యక్తి ప్రత్యేక పూజలు

▸▸ సన్మానించిన ఆలయ అర్చకులు



స్వామివారిని దర్శించుకుంటున్న సాజిద్

భిక్కనూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మతాలు వేరైనా దేవుడు ఒక్కడే, పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే అంటూ ఒక ముస్లిం సోదరుడు స్వామివారిని దర్శించుకుని హారతి, ప్రసాదం తీసుకుని ఆలయంలో భక్తులను ఆశ్చర్యంలో పడేసిన అరుదైనా సంఘటన భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో చోటు చేసుకుంది. భిక్కనూరు గ్రామానికి చెందిన సాజిద్ శ్రావణ సోమవారం సందర్భంగా ఆలయానికి వచ్చి స్వామివారిని భక్తులతో కలిసి దర్శనం చేసుకుని హారతి తీసుకుని అర్చకులు అందజేసిన స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. దీంతో అక్కడి భక్తులు సాజిద్ మత సామరస్యానికి ఫిదా అయి అభినందించి అతడితో సెల్ఫీలు, వీడియోలు తీసుకున్నారు. ఈ మేరకు సాజిద్‌ను ఆలయ అర్చకులు సన్మానించారు. ఈ సందర్భంగా సాజిద్ మాట్లాడుతూ ప్రతీ శివరాత్రికి శ్రీ సిద్ధరామేశ్వర స్వామికి అభిషేకం చేస్తానని, శ్రావణమాసంలో ప్రతీ సోమవారం దర్శనం చేసుకుంటానని తెలిపారు.

శ్రీకాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో

అంగారక చతుర్థి కార్యక్రమాలు



కాశీ విశ్వనాథ దేవాలయం

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మంగళవారం అంగారక చతుర్థి కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సిద్ధలక్ష్మి సమతంగా మహాగణపతి మూలమంత్ర హోమాలు, పూర్ణాహుతి, సంకష్టమర చతుర్థి సందర్భంగా మహాగణపతికి విశేష ద్రవ్యాల అభిషేకం, అర్చన, నీరా జన సేవ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వ హించనున్నారు.

వాహనాల తనిఖీలు

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి నుంచి రాంపూర్, మిట్టపల్లి మల్లాపూర్, కమలాపూర్ వెళ్లే దారిలో వాహన దారులకు సోమవారం డిచ్‌పల్లి ఎస్సై షరీఫ్ ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేశారు. లైసెన్సులు, హెల్మెట్ లేని వాహనాలకు జరి మానా విధించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని, హెల్మెట్ ధరించాలని, లైసెన్సులు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఏకచక్రేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు



శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర ఆలయానికి భక్తులు సో మవారం పోటెత్తారు. శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో బారులు తీరా రు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు గణేష్ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. వివిధ గ్రామాల నుంచి భక్త లు సైతం పాదయాత్రగా ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిద్ధుల గుట్టపై ఘనంగా పల్లకి సేవ



పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

ఆర్మూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం పల్లకి సేవా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు సిద్దేశ్వరునికి పూజలు నిర్వహించి శివాలయంలో పంచామృతం, బిల్వపత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రామాలయం, దత్తాత్రేయ ఆలయం, దుర్గమాత ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున్న అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుమన్, కొడిగెల మ ల్లయ్య, పీసీ గంగారెడ్డి, చరణ్‌రెడ్డి, బట్టు శంకర్, జిమ్మి రవి, సంధ్య, శ్రీనివాస్, ప్ర శాంత్‌గౌడ్, బోండ్ల ఆనంద్, కొంతం మంజూలా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లి కోటిలింగేశ్వర ఆలయంలో

శ్రావణమాస ప్రత్యేక పూజలు, పాలాభిషేకం



చౌట్‌పల్లి కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 11: (ఆంధ్రజ్యోతి) శ్రావణ మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని చౌట్‌పల్లి గ్రామశివారులో కొలువుదీరిన శ్రీఉమా పార్థివ కోటిలింగేశ్వర ఆలయంలో పాలాభిషేకం, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ ప్రధన అర్చకులు ఆయల ధర్మకర్తలు భు వన గంగాప్రసాద్ దీక్షింతులు అద్వర్యంలో స్వామివారికి పాతో అభిసేకంచి పెరగు సొంటి, మిర్యాలు ఎడు ఉసిరికియలు, తానికాయ, కరక్కాయపొడి కలిపిన పదార్థాలతో అన్నాభిషేకం యాగశాలలో రుద్రహోమం కార్యక్రమాలు ఘణంగ నిర్వహించారు. ఈ కార్యకాక్రమాల్లో ప్రణవేశ్వరి బ్రహ్మానందంస్వామి, చౌట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు

వైభవంగా పార్వతి పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ఠాపన



మహిళలు కలుశాలతో ఆలయానికి వెళ్తున్న దృశ్యం

వేల్పూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక రామాలయంలో ప్రతిష్ఠాపన నిర్వహించే మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ప్రతిష్ఠాపన స్థలం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కలుశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. 13వ తేదీన పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ కమిటి సభ్యులు, ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు



ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేపడుతున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ సోమవారం పురస్కరించుకుని పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో గల ద్వాదశ జ్యోతిర్లింగాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుంచి అర్చకులు పాండురంగశర్మ, పురోషోత్తమశర్మలు వేదమంత్రాల మధ్య ద్వాదశ జ్యోతిర్లింగాలకు అభిషేకాలు , అర్చనలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని శివలింగాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం తరుణ్‌రెడ్డి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులున్నారు.

అక్రమంగా ఇసుక నింపుతున్న టిప్పర్‌తో పాటు డోజర్ల పట్టివేత

బోధన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): హన్నా గ్రామ శివారులో నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ల నుంచి అక్రమంగా ఇసుకను నింపుతున్న ఇసుకతో పాటు డోజర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి హన్నా గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ నుంచి అక్రమంగా ఇసుక నింపుతున్నారని పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ క్రమంలో ఇసుక టిప్పర్‌తో పాటు డోజర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసు క అక్రమంగా తరలించిన, ఇసుకను డంప్ చేసి, అర్ధరాత్రి పూట అక్రమంగా ఇసుక రవా ణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నియమనిబంధనల మేరకే ఇసుకను తరలించాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేయబడతాయని హెచ్చరించారు.

ప్రమాదకర గుంతల పూడ్చివేత



గుంతలను పూడ్చిన పోలీసులు

డిచ్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి నుంచి నడిపల్లికి వైపు వెళ్లే రోడ్డు మార్గం ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదకరంగా గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండటంతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం డిచ్‌పల్లి సీఐ వినోద్ గ్రామస్థుల సహకారంతో రోడ్డును మరమ్మతులు చేయించారు. గ్రామస్థుల సహకారంతో సీఐ వినోద్ డిచ్‌పల్లి నుంచి నడిపల్లి వరకు ఇరువైపులా ఉన్న రోడ్డుపై గల ప్రమాదకరమైన గుంతలను పూడ్చి మరమ్మతులు చేయించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట డిచ్‌పల్లి, నడిపల్లి పోలీస్ అధికారులు శ్రీనివాస్, అరుణ్, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయం వైపు కన్నెత్తి చూడని అధికారులు



మూసి ఉన్న గ్రంథాలయ భవనం

జుక్కల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో 2019 సంవత్సరంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 20 లక్షల నిధులతో భవన నిర్మాణం చేసి గ్రంథాలయం ప్రారంభించారు. అప్పటి ఎంపీ బీబీ పాటిల్ కౌలాస్ గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన చొరవ తీసుకొని గ్రామంలో గ్రంథాలయం భవనము మంజూరు చేయించి ప్రారంభించారు. గ్రామంలో విద్యార్థులు గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగాలు సాధించాలని ప్రారంభం సమావేశంలో ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్తులు తమ గ్రామంలో గ్రంథాలయం ఏర్పడడంతో దినపత్రికలు ఇతర పుస్తకాలు చదువుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో దినపత్రికలు ఉపయోగపడతాయని యువకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ వారి ఆశలు నిరాశగా మారాయి. సుమారు గ్రంథాలయ భవనం ప్రారంభించి ఆరు సంవత్సరాల అయినప్పటికీ గ్రంథాలయానికి పాలకులు పత్రికలు రాకపోవడంతో గ్రంథాలయం భవనము ఎప్పుడు చూసినా మూసి ఉంటున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆరు సంవత్సరాల నుంచి గ్రంథాలయానికి అధికారి లేకపోవడంతో గ్రంథాలయం భవనానికి వేసిన తాళం వేసినట్లే ఉందని మస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రంథాలయం భవనం కోసం గ్రామానికి చెందిన వీరేశం పటేల్ స్థలం ఉచితంగా దానం చేసి భవన నిర్మాణానికి సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ స్పందించి గ్రంథాలయం అధికారి కేటాయించి దినపత్రికలు వచ్చే విధంగా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సొసైటీ సభ్యుల మూకుమ్మడి రాజీనామా

» కలెక్టర్ కార్యాలయంలో సమర్పణ

» ఆర్థిక ఇబ్బందులే కారణం

బోధన్, ఆగస్టు11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగెం గ్రామంలో ఉన్న సొసైటీ పాలకవర్గ సభ్యులు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు అంకిత్‌కు సొసైటీ అధ్యక్షుడు ముత్తారెడ్డితో పాటు సభ్యులు రాజీనామా పత్రాలను సమర్పించారు. సొసైటీల నెలకొన్న ఆర్థిక ఇబ్బందులే రాజీనామాలకు కారణమని సొసైటీ అధ్యక్షుడు ముత్తారెడ్డి పేర్కొన్నారు. తనతో పాటు 10మంది డైరెక్టర్లు రాజీనామా చేశారన్నారు. గతంలో సొసైటీ సెక్రెటరీగా పని చేసిన సాయిలు అవకతవకలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఆయన స్థానంలో వచ్చిన సెక్రెటరీ అశోక్ అవకతవకలు పూడ్చలేకపోయారని తెలిపారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు మరింత పెరిగాయన్నారు. సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన రాజీనామా చేశామని తెలిపారు. కాగా, సొసైటీ సెక్రెటరీ అశోక్ మాట్లాడుతూ.. అధ్యక్షుడికి ఆరోగ్యం బాగాలేదని, అందుకే రాజీనామా చేశారని తెలిపారు. సొసైటీ పాలకవర్గం రాజీనామా చేయడంతో వానాకాలం సీజన్‌కు సంబంధించిన క్రయ, విక్రయాల లావాదేవీలు ప్రశ్నార్థకంగా మారాయి. సంగెం సొసైటీ పాలకవర్గం రాజీనామా చేయడం జిల్లాలో కలకలం రేపింది.

వరుణదేవా కరుణించు..

● సిరికొండలో గ్రామ దేవతలకు జలాలతో అభిషేకం

సిరికొండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సిరికొండ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ దేవతలకు జలాలతో అభిషేకం చేశారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా మండలంలో సమృద్ధిగా వర్షాలు కురువ లేదని రైతులు పూజలు చేశారు. డప్పు చప్పుళ్లతో గ్రామ దేవతలకు పూజలు చేసి వర్షాలు సమృద్ధిగా కురిపించాలని వేడుకున్నారు. అలాగే వర్షాలు కురిపించాలని వేడుకుంటూ శ్రీలొంకరామలింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు వరుణ యాగం ప్రారంభించారు. శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో యాగం ప్రారంభించారు.

నులిపురుగుల నివారణే లక్ష్యం

నివారణ మాత్రలు అందరికి పంపిణీ చేయాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

మోపాల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఒక సంవత్సరం నుంచి 19ఏళ్ల వయస్సు కలిగిన వారందరికి తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బోర్గాం (పి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలలకు చెందిన బాల బాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4లక్షల మంది 1-19 సంవత్సరాల వయస్సు కలిగిన బాల బాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏవైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే ఈనెల 18న మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పని సరిగా మాత్రలు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వందశాతం విజయవంతం అయ్యేలా వైద్య, విద్య శాఖలతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. 1009మంది విద్యార్థులు కొనసాగుతున్న బోర్గాం (పి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ గురించి ప్రజల్లో ఎంతో సదాభిప్రాయం ఉందని అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లా యంత్రాంగం తరఫున ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రాజశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలను వేయించాలి

సిరికొండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలను వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తుకారం అన్నారు. జాతీయ నులి పురుగు నిర్మూల దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని మాడల్ స్కూల్లో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో తుకారం విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో చేరిన ఐదేళ్ల పిల్లల నుంచి 19ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలను వేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు. 1-5 వయస్సుగల పిల్లలు/బడిబయట ఉన్న పిల్లలకు, కౌమార దశలో ఉన్న వారు ఖచ్చితంగా మాత్రలను వేయించాలన్నారు. 1-2 వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్ర చూర్ణం చేసి అందించాలని, 2-3 వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రను చూర్ణం చేసి పరిశుభ్రమైన నీటిలో కలిపి అందించాలన్నారు. మూడేళ్ల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రను సరిగ్గా నమిలించి నీటితో మింగించాలని తుకారం సూచించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి నాగోరావు, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్‌రెడ్డి, మండల వైద్యాధికారి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ ఆలయంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పూజలు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఖాళీ స్థలంలో హాల్‌తో పాటు కార్యాలయం గదుల నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆలయంలో భక్తుల కోసం హాల్‌తోపాటు కార్యాలయ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్ బిన్‌హందాన్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆలయ ఈవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు. .

పోలీస్ 'ప్రజావాణి'కి 22 ఫిర్యాదులు

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి):ఫిర్యాదుల సమస్యలను విని చట్ట ప్రకారం పరిష్కరించాలని సిపి సాయి చైతన్య పోలీస్ అధికారులను కోరారు. జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్లకు ఎస్‌ఐలకు సీఐలకు ఫోన్ చేసి మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమాదం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.

ధర్నాలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో జిల్లాకు చెందిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఆల్ పెన్షనర్స్ నాయకులు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల, పే రివిజన్ కమిటీ రిపోర్టును తెప్పించుకొని 40శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ మహాధర్నాలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

'ప్రజావాణి'కి జిల్లా అధికారులు హాజరుకావాలి

● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి అన్నిశాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపవద్దని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారుల హాజరును పరిశీలించేందుకు అటెండెన్స్ తీసుకోవాలని సూచించారు. సోమవారం అదనపు కలెక్టర్లు అంకిత్ కుమార్, కిరణ్ కుమార్‌లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి పిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణికి 83వినతులు అందాయి. వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

అధికారుల డుమ్మాపై కలెక్టర్ ఆగ్రహం

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో పలు శాఖల జిల్లా అధికారులు లేకపోవడంతో ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరుకాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఎవరికైనా అత్యవసర పని ఉంటే ముందుగానే కలెక్టర్ దృష్టికి తేవాలని సూచించారు. అనుమతి లేకుండా ప్రజావాణికి హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత కొంత కాలంగా ప్రజావాణిలో జిల్లా అధికారులు హాజరు అంతంత మాత్రంగానే ఉంటుంది. కొంతమంది మాత్రమే జిల్లా అధికారులు హాజరవుతున్నారు. కలెక్టర్ ఉన్నప్పుడు జిల్లా అధికారులు ఎక్కువ మంది కనిపిస్తూ కలెక్టర్ లేనప్పుడు కిందిస్థాయి సిబ్బందిని పంపిస్తూ మమ అనిపిస్తున్నారు. గత రెండు వారాల్లో కలెక్టర్ కొద్దిసేపు లేకపోవడంతో జిల్లాస్థాయి అధికారులు చాలమంది మధ్యలోనే ప్రజావాణిని వదిలేసి వెళ్లిపోయారు. ఇంకొంతమంది జిల్లాస్థాయి అధికారులు కిందిస్థాయి సిబ్బందిని చాలా రోజుల నుంచి పంపుతున్నారు. కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులే ప్రజావాణికి రావాలని చెప్పినా పట్టించుకోవడం లేదు. గత కొన్ని వారాలుగా ప్రజావాణి అధికారుల స్థానంలో ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయి. దీనిని గమనించిన కలెక్టర్ తప్పనిసరిగా ప్రజావాణికి రావాలని ఆదేశాలు జారీచేశారు. ఇప్పటినుంచైనా ప్రజావాణికి జిల్లా అధికారులు వస్తారో లేదో వేచి చూడాలి.

మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ కమిషనర్ రవిబాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ప్రజావాణిలో బీఎల్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. విధినిర్వహణలో కార్మిక నాయకుల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నాడని తెలిపారు. డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సబ్బనిలత, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

● సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

● ఎరువుల స్టాక్ ప్రదర్శించాలని సూచించిన కలెక్టర్

మోపాల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మండలం బోర్గాం (పి) గ్రామంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్ అక్కడి సిబ్బంది హాజరును పరిశీలించారు. హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీస్తూ రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్‌సి చెకప్‌లు, టిబి ముక్త్ భారత్ అభియాన్,ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర ఆరోగ్య సేవా కార్యక్రమాల గురించి ముందుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రజలకు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్ జరిపించాలని కోరారు. హెల్త్ సెంటర్‌కు నూతన భవనం మంజూరైనందున త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అనంతరం హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకు గదుల్లో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను సందర్శించి ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికి కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు.

స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మహిళ సంఘాల్లో సభ్యులను చేర్పించాలని డిఆర్‌డివో సాయగౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ ట్రైయినీ సమావేశ మందిరంలో అన్ని మండలాల ఏపీఎం, సీసీ అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో లేని అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని అన్నారు. 60 సంవత్సరాల పైబడిన వృద్ధులతో సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగుల సంఘాలు కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. కిషోర బాలికల సంఘాలు 15నుంచి 18సంవత్సరాల మధ్య వయస్కులను సంఘాలుగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో మదుసూదన్, డిపిఎం, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి

సిరికొండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండలం రావుట్ల గ్రామ కార్యదర్శి కిషన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు దామోదర్ మండల సహాయ కార్యదర్శి రాజేందర్, చిన్నరాజన్న, మోతిలాల్, నవీన్, ఇందిర, స్వరూప, దాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవం

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): గురు రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో గల బృందావన్ సన్నిధానంలో ఉత్సవంలో బాగంగా స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. వేదమంత్రాలు, రాఘవేంద్ర స్వామి నామాలతో హోమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ రాఘవేంద్ర స్వామి రథత్సోవాన్ని భక్తుల నామస్మరణతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్న ప్రసాదంలో పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మధ్వాచార్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

శివాలయాల్లో శ్రావణమాస పూజలు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం శివాలయాల్లో శివుడికి రుద్ర నమక చమకంతో పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో నమక చమకం, శివ నామాలతో హోమక్రతువును నిర్వహించారు. శ్రావణమాసం శివుడి రోజు కావడంతో ఉదయం నుంచి ప్రారంభమైన అభిషేకాలు సాయంత్రం వరకు కొనసాగాయి. పలు ప్రాంతాల్లో కొలువుదీరిన శివాలయాల్లో ప్రత్యేక బిల్వార్చన పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు సుహాస్ శాఖాయ్, మకరంద్ శాఖాయ్‌లు వేద మంత్రాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించి లక్ష బిల్వార్చన పూజలు చేశారు. ఆలయ మాఢ వీధుల గుండా సాయంత్రం శివ పార్వతులు పల్లకి సేవలో దర్శనమిచ్చారు. మేళతాళాలతో భక్తుల శివనామ స్మరణతో పల్లకి సేవను ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. అనంతరం స్వామికి నిశి పూజ నిర్వహించి ఏకాంత సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రవీందర్ గుప్త, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎన్జీవోస్ అధ్యక్షుడి జన్మదినం

సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి)టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.జన్మదిన సందర్భంగా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ చిన్న వయసులో టీఎన్జీవోస్ బాధ్యతను భుజాలపై వేసుకున్న సుమన్ మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, దినేష్ బాబు,అన్ని యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

● రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

సుభాష్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 100 బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఆర్‌జిపిఆర్‌ఎస్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌జిపిఆర్‌ఎస్ జోనల్ ఇంచార్జి మోత్కురి నవీన్,వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్,సంతోష్ రెడ్డి, ఇందుర్ శేఖర్, వెంకటేశ్వర పటేల్, ఇట్టం జీవన్, నాయకులు రాజేంద్ర ప్రసాద్,వివిధ మండలాల అధ్యక్షులు బోదిరే స్వామి,ముత్యం రెడ్డి, లక్ష్మణ్, షహీద్,సాయిరెడ్డి, చిన్న బాలరాజు,విజయ్,భూమేష్ రెడ్డి, మహిపాల్, రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

'వ్యయ'సాయం.. పెట్టు'బడి'

(5వ పేజీ తరువాయి)

జూన్, జూలై, ఆగస్టు నెలల్లో పిల్లల విద్య కోసం ప్రైవేట్ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలలో చేర్చాలంటే రూ.20 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. ఒకటి నుంచి మూడో తరగతి వరకు రూ.20 వేల నుంచి రూ.35 వేలు, నాలుగు నుంచి ఏడోతరగతి వరకు40 వేల వరకు ఉంటుంది. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.50వేల వరకు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్నారు. ఇక కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో నర్సరీ నుంచి 6వ తరగతి వరకు రూ.50వేల వరకు ఫీజులు చెల్లిస్తుండగా 7 నుంచి 10వ తరగతి వరకు రూ.80 వేల వరకు చెల్లించాల్సిందే. కళాశాల విషయానికి వస్తే పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇంటర్ మొదటి సంవత్సరానికి వస్తే రూ.90వేల నుంచి రూ.1,10,000, రెండో సంవత్సరానికి రూ.1,10,000 నుంచి రూ.1,60,000 వరకు వసూళ్లు చేస్తున్నారు. ఇలా పాఠశాల ప్రారంభసమయం పూర్తికాగానే చెల్లించే మొదటి ఇన్స్‌టల్ ఫీజులను లెక్కిస్తే రూ.700కోట్లకు పైగానే ఉంటుందనే అంచనాలు ఉన్నాయి.

రెండుసార్లు దుక్కులు..

పత్తిపంటకు సంబంధించి రైతులు ముందుగా రెండుసార్లు దుక్కులు వేయాల్సి ఉంటుంది. దానికి రూ.3500 రోటవేటర్ వేస్తే రూ.2 వేలు ఖర్చుఅవుతుంది. దానితో పాటు విత్తనాలు వేసేందుకుగోర్‌కు కలిపి రూ.4 వేల చొప్పున ఎకరాన మొత్తం రూ.10 వేలవరకు ప్రారంభం ఖర్చు కనిపిస్తుంది. ఇక విత్తనాల విషయానికి వస్తే ముందుగా విత్తనాలు వేయడం ఆ తర్వాత కొన్ని మొలకెత్తని వాటి స్థానంలో కొత్తవిత్తనాలు వేయడం వరకు రెండు ప్యాకేట్ల వరకు పడుతుండగా విత్తనాలు వేసిన కూలీ ఖర్చులతో కలిపి రూ.2వేల వరకు ఖర్చు అవుతుంది. ఇలా ఎకరానికి సగటున రూ.12 వేల వరకు ఖర్చు అవగా ఉమ్మడి జిల్లాలో 50 ఎకరాలలో పంట సాగవుతుంది. సుమారు 60కోట్ల వరకు ఖర్చుకానుంది. అలాగే మొక్కజొన్న ఎకరాన 5కిలోల విత్తనాల బ్యాగు వేయాల్సి ఉంటుంది. ఈ 5కిలోల బ్యాగు రూ.6 వందల నుంచి రూ.2 వేల వరకు ఖర్చు అవుతుంది. విత్తనాలను విత్తేందుకు ట్రాక్టర్‌కు రూ.2వేల వరకు, మందులకు రూ.200 నుంచి రూ.600 వరకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇలా ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంట సాగవుతుంది. ఈ లెక్కన మొక్కజొన్న పంట సాగుకు ఎకరాన రూ.10 నుంచి రూ.12 వేలవరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తే రూ.110 కోట్ల వరకు ఖర్చుచేశారు. జిల్లాలో సోయా పంట సైతం సుమారు 1.30లక్షల ఎకరాలలో సాగవుతుంది. ఎకరాన ఈ పంట సాగుచేయాలంటే రూ.12 వేల వరకుఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఎకరాన 30కిలోల విత్తనాల బ్యాగు అవసరం కానుంది. ఈ బ్యాగుకు రూ.800 నుంచి రూ.1200ల వరకు వేచించారు. సోయా విత్తనాలను విత్తేందుకు ట్రాక్టర్ ఖర్చుకై ఎకరాన రూ.1200లు మందులకు రూ.600 నుంచి రూ.800 వరకు వెచ్చిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన జిల్లాలో సోయాపంట సాగుకు రూ.130 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు. వీటితో పాటు కందులు, పెసర్లు, మినుము పంటలు సైతం వేల ఎకరాలలోనే రైతులు సాగుచేస్తున్నారు. ఈ పంటల సాగుకు కూడా జిల్లాలో మరో రూ.60కోట్లకు పైగానే ఖర్చుపెట్టారు.


రైతు బీమాతో.. కొండంత ధీమా

(5వ పేజీ తరువాయి)


2025 -26 సంవత్స రానికి ప్రీమియం చెల్లిస్తే ఈనెల 14వ తేదీ నుంచి కొత్త పాలసీ అమల్లోకి వస్తుంది. కొత్తా పట్టాదార్ రైతులకు జూన్ 5వ తేదీ వరకు పట్టాపాస్‌బుక్‌లు పొందిన వారికి, ఇంత వరకు రైతు బీమా చేసుకోని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రైతు స్వతహాగా తానే దరఖాస్తును వ్యవసాయ అధికారులకు అందజేయాలి. కొత్తగా పాస్‌పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి ఫారంతో రైతు పట్టాదార్ పాస్‌పుస్తకం జిరాక్స్ స్థానిక తహసీల్దార్‌తో డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, రైతు ఆధార్‌కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డును జత చేసి దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్ కార్డులో 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సున్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కాగా, దీనికి సంబంధించిన ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించనుంది.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


సుభాష్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతు చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అందజేశారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 121మంది లబ్దిదారులకు సుమారు 35లక్షల 62వేల రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా బావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేక మందికి సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరు చేయించానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందేలా ప్రయత్నిస్తానన్నారు. సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారుని దరఖాస్తులను సెక్రెటరియెట్‌కు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15శాతం నుంచి 20శాతమే చెల్లిస్తుందన్నారు. లక్షల్లో ఖర్చు ఉంటే కేవలం 15నుంచి 20వేలు మాత్రమే ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50శాతం ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకానికి మంగళం పాడిందన్నారు. మహిళలకు 2500 పెన్షన్, తులం బంగారం, ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు. .



చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,01,700	రూ.93,900	రూ.1210

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మహావతార్ నరసింహ (11.05, 1.55,5.00, 8.00, 10.50)
స్క్రీన్-2 : అతడు (10.10)
: సూ ఫ్రమ్ సో (1.50,7.35,10.30)
:మహావతార నరసింహ (4.45)
స్క్రీన్-3 : :మహావతార నరసింహ (10.10)
: సయ్యార (హిందీ) (1.00)
: కింగ్డమ్ (4.10, 10.15) : వెపన్స్ (ఇంగ్లీష్) (7.25)
స్క్రీన్-4 : మాత్ర (10.00)
: వెపన్స్ (ఇంగ్లీష్) (12.40)
: బకాసుర రెస్టారెంట్ (3.30,10.25)
: అతడు (6.45)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : అతడు (10.30, 10.30)
: కింగ్డమ్ (1.35, 7.30)
: సూ ఫ్రమ్ సో (4.40)
స్క్రీన్-2 : సూ ఫ్రమ్ సో (1.40,7.30, 10.30)
: సర్ మెడమ్ (4.30)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహ (11.00, 1.40, 4.30, 7.30, 10.30)

దేవి : మహావతార నరసింహ (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : అతడు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : బకాసుర రెస్టారెంట్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్